పల్లకీలో ఊరేగిన పాలెం వెంకన్నస్వామి

స్వామివారిని పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 15: మండలంలోని పాలెంలో అలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం ఐదో రోజు వేంకటేశ్వరస్వామి పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో నిత్యారాధన, ప్రభంజ పారాయణం కార్యక్రమాలు, శ్రీ వేంకటేశ్వరస్వామి భజన మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి భజన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం హోమం, బలిహరణం, పల్లకీ సేవ కార్యక్రమాలునిర్వ హించారు.

ఆభరణాలు బహూకరణ

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ కృష్ణగౌడ్, మంజుల దంపతులు వేంకటేశ్వరస్వామికి బంగారు పూతతో కూడిన అభయహస్తం, వామ అస్త్రాలను ఈవో రంగారావుకు గురువారం అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చినందుకు మొక్కులో భాగంగా రూ.లక్షా 10వేలు వెచ్చించి ఆభరణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శరత్‌చంద్ర, శ్రీహిత, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌బాబు, రాఘవేందర్, శివ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

వంగూరు, ఫిబ్రవరి 15: బాధిత కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండలంలోని ఉల్పర గ్రామంలో బుధవారం తెల్లవారుజామున విద్యుదాఘాతంతో మృతి చెందిన ఇమ్రాన్ అహ్మద్ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించి రూ.5 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ప్రవీణ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమేశ్,అంజీ, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ఊర్కొండ, ఫిబ్రవరి 15: మండలంలోని ముచ్చర్లపల్లికి చెందిన ముగ్గురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు గురువారం బీఆర్ఎస్ మండల నాయకుడు జంగయ్య చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు మాత్రమే ప్రజలకు కనిపిస్తూన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 70 రోజులు అవుతున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు ముచ్చర్ల ధర్మేందర్ రెడ్డి, గిర్దావరి సత్తీశ్, వెంకటేశ్, నర్సింహా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనుల పరిశీలన

వెల్దండ, ఫిబ్రవరి 15: మండలంలోని నారాయణపుర్ గ్రామం నుంచి హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారివరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను గురువారం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు అంజినాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామం నుంచి జాతీయ రహదారి వరకు 3 కిలో మీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వం రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయగా గుత్తేదారు ఇటీవల పనులు ప్రారంభించారన్నారు. పనులు నాణ్యతగా చేపట్టాలని గుతేదారుకు సూచించారు.

Public Notice

My client Gunti Mybu S/o.,Hanmanthu, aged: 26 years, Occu; Business ,R/o. H.No. 1-7/2, Allapur village of Tadoor Mandal, Nagarkurnool Dist ,Telangana State have lost his Plot No. 8, an admeasuring 167.27 Sq.Yards, Situated in Sy.No. 64/E at Kalwakurthy Town/ Municipality Limits of Kalwakurthy Mandal, Nagarkurnool Dist, Telangana State Original Registered Link Documents vide Document Nos. 8550/2021 and 10096/2021 on 03-02-2024 at Kalwakurthy Bus Stand while intending to pick his Nagarkurnool Bus to reach his home , if any body have seen, found or traced out the above Original Registered Link Documents vide Document Nos. 8550/2021 and 10096/2021 the same may be informed below numbers , the informed person will be suitably rewarded.

J Shankaraiah, B.Com, L.L.B, Advocate/Notary
Cell Nos: **9394825107, 9110311077**

బంజారాల ఆరాధ్యుడు సేవాలాల్

- ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో రోహిత్‌గోపిడి
- ఘనంగా జయంతి వేడుకలు
- గిరిజన నాయకుల బైక్‌ర్యాలీ

అచ్చంపేట/అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 15: దేశంలోని బంజారాలకు దశ–దిశను చూపించి హైందవ ధర్మం, అహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటేలా సంత్ సేవాలాల్ మహరాజ్ పునాదులు వేశారని మన్ననూర్ ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో, డీఎఫ్‌వో రోహిత్‌గోపిడి అన్నారు. గురువారం సేవాలాల్ జయంతిని పుర్కరించుకొని అచ్చంపేటలో అటవీశాఖ గిరిజన ఉద్యోగులు జయంతి వేడుకలు నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా మహాభోగ్ నిర్వహించారు. చందులాల్ బావోజీ ఆశీర్వచనాలు చేశారు. అనంతరం డీఎఫ్‌వో మాట్లాడారు. అటవీశాఖలో పనిచేస్తున్న బంజారా ఉద్యోగులు జయంతి వేడుకలు నిర్వహించడాన్ని అభినందించారు. మార్నింగ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో జయంతి వేడుకలు నిర్వహించారు. అచ్చంపేటలోని గిరిజన ఆశ్రమ పాఠశాల, ఐనోల్ బాలికల గురుకుల పాఠశాల, కొండనాగుల గిరిజన వసతిగృహం, ఆయా పాఠశాలలు, కార్యాలయాల వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అటవీశాఖ ఉద్యోగులు రేంజర్ ఆదిత్య, రాంబాబు, వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు చందునాయక్, హన్మంతు సీనియ ర్ వాకర్స్ కోశాధికారి నగేశ్, ప్రచార కార్యదర్శి రూప్ల, సహాయ కార్యదర్శి చందర్‌లాల్, బిచ్యా, గౌరవ సలహాదారులు నర్సోజీ, మాద్య, రేడ్యా, సెంట్రల్ ఫిలింబోర్డు మెంబర్ శ్రీనునాయక్, భాస్కర్, నిరంజన్, పుల్లయ్య, లక్ష్మణ్, నర్సింహ, స్వామి, రాములు, శ్రీకాంత్, రమే శ్, వెంకటేశ్, శ్రీను ప్రిన్సిపాల్ వాణి సరళ, , నాయకులు రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

సేవాలాల్ జీవితం ఆచరణీయం

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 15: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జీవితం అందరికీ ఆచరణీయమని సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ నాయకుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం కొల్లాపూర్‌లోని గిరిజన భవన్ వద్ద సంత్ సేవాలాల్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాభోగ్ కార్యక్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం నియోజకవర్గస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను అడిషనల్ కలెక్టర్ దీపక్ కుమార్, మాజీ జెడ్పీటీసీ హన్మంత్ నాయక్, ఎంపీపీ భోజ్యా నాయక్, కౌన్సిలర్ రహీంపాష, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరావు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమ్లానాయక్, గిరిజన సంఘం నాయకులు గోవింద్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఖాదర్ పాష, వేణుగోపాల్‌యాదవ్, గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో సేవాలాల్ చిత్రపటానికి పూజ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ దీపక్‌కుమార్

వెల్దండలో ..

వెల్దండ, ఫిబ్రవరి 15: మండల కేంద్రంలోని గిరిజన భవనంలో శుక్రవారం గిరిజనులు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్ , మాజీ ఎంపీటీసీలు హన్మంతునాయక్, గణ్యానాయక్, కాడురాం, నాయకులు పంతునాయక్, తిర్పతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో సేవాలాల్ చిత్రపటానికి పూజ చేస్తున్న డీఎఫ్‌వో రోహిత్‌రెడ్డి

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 15: మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాభోగ్ కార్యక్రమం నిర్వహించి, అగ్ని దేవతలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సేవాలాల్ చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సంత్‌సేవాలాల్ గిరిజనుల్లో మూఢనమ్మకాలు పోవాలని కోరుకున్నాడని అన్నారు. నాగర్‌కర్నూల్‌లో స్థలం ఉంటే భవనం నిర్మించేందుకు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. తక్షణంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మండల కేంద్రంలో న్యూ భవనం కోసం నిధులిస్తానన్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ లీలావతి, మాజీ ఎంపీపీ జయలక్ష్మి, మాజీ సర్పంచులు వేణుగోపాల్‌గౌడ్, రవినాయక్, హర్యానాయక్, హుని, నాయకులు మల్లయ్యగౌడ్, మాన్యానాయక్, తారాసింగ్, వెంకటేశ్, పాండు, శంకర్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, ఫిబ్రవరి 15: మండలంలోని గిరిజనులు గురువారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జకినాలపల్లి గ్రా మ పరిధిలోని అమ్మపల్లి తండా, మంతంతండా, బొమ్మరాజుపల్లి పరిధిలోని భుర్మాన్ కుంట తండా, ఊర్కొండపేట తండా, ఠాగూర్ తండాల్లో సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆయా తండాల యువకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో మేగ్యానాయక్, పూణ్యానాయక్, దేవిలాల్ నాయక్, పత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

వెల్దండ, ఫిబ్రవరి 15: మండలంలోని బర్కత్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నెంట బీరయ్య బుధవారం చెర్కూర్ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో స్థానిక ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్న బీరయ్యను శుక్రవారం మండల నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు మోతీలాల్, శంకర్‌నాయక్, కాడురాం తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

ఊర్కొండ, ఫిబ్రవరి 15: మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన గొల్ల సత్తయ్య అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ, కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి స్థానిక నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆలాగే బీఆర్ఎస్ ఉమ్మడి మిడ్జిల్ మండల మాజీ అధ్యక్షుడు గిరి నాయక్ రూ.2వేలు అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో రాచాల పల్లి మాజీ ఉప సర్పంచ్ పరుశురాములు, నాయకులు పత్లావత్ రవి, బండికంటి శ్రీనువాసులు, అజయ్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం యాప్స్‌పై అవగాహన ఉండాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 15 : కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే అన్నిరకాల యాప్స్‌పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా గురువారం మధ్యాహ్నం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే వివిధ రకాల యాప్స్ ఎలా ఉపయోగించాలో ఎలా పని చేస్తాయో వివరించారు. ఈ సమావేశంలో అధికారులకు గల అన్ని రకాల సందేహాలను కేంద్ర ఎన్నికల సంఘం నివృత్తి చేశారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అభ్యర్థులు ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా ఉండేందుకు కేంద్ర ఎన్నికల సంఘం యాప్స్ గురించి అధికారులు క్షుణంగా తెలుసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామరావు, జెడ్పీ సీఈవో దేవ సహాయం, డీఆర్డీవో పీడీ ఓబులేసు, జిల్లా అధికారులు ఉన్నారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఉదయ్‌కుమార్, అధికారులు

ఇతర మార్కెట్లకు అనుగుణంగానే ధర

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట, ఫిబ్రవరి 15: ఇతర మార్కెట్ యార్డుల్లో ఉన్నట్లుగానే అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో పంటలకు ధర ఉన్నదని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌యార్డును సందర్శించి, రైతులతో మాట్లాడారు. వారం రోజులుగా మద్దతు ధర కోసం ఆందోళన చేస్తున్న రైతుల నుంచి వివరాలు సేకరించారు. వ్యాపారులతో మాట్లాడారు. సరైన ధర ఇవ్వకుండా, అవుటన్ తీయకుండా, వ్యాపారులు సిండికేట్‌గా మారి ఇష్టానుసారంగా ధర నిర్ణయిస్తున్నారని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. మార్కెట్‌లో సరైన వసతులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇతర ప్రాంతాల్లోని మార్కెట్లలో ఇస్తున్నట్లుగానే ధర ఇస్తున్నామని ధరలు తగ్గించడం లేదని వ్యాపారస్తులు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవుటన్ ప్రకారంలో ధర ఉంటుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఒకరోజు ధర చేసి, మరుసటి రోజు తూకం చేస్తారని, వారంలో మూడ్రోజుల పాటు మార్కెట్ ఉంటుందని అన్నారు. మధ్యాహ్నం రైతులకు అన్నదానం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మార్కెట్‌లో రాత్రివేళ ఇబ్బంది లేకుండా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని మార్కెట్ సెక్రటరీని ఆదేశించారు. రైతులు పెద్దసంఖ్యలో రావడం వల్ల సమస్య వస్తున్నదని, సమస్య పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

సూర్యనారాయణస్వామి వార్షికోత్సవ వేడుకలు



యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

తాడూరు, ఫిబ్రవరి 15: మండలంలోని భలాన్‌పల్లిలోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో గురువారం పంచ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం సూర్యనారాయణ స్వామి ఉత్సవ విగ్రహ ఊరేగింపు, 7గంటలకు స్వామి వారికి అభిషేకంతో పాటు సూర్య పారాయణం, అనంతరం యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమం లో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

జిల్లా రవాణాధికారిగా నవీన్

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 15 : జిల్లా రవాణా శాఖాధికారిగా నవీన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం ఆర్టీఏ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. నారాయణపేట జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా డీటీవోగా పని చేస్తున్న ఎర్రిస్వామి సికింద్రాబాద్ డివిజన్ పరిధి రవాణా శాఖాధికారిగా బదిలీ అయ్యారు.

జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా గాయత్రి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 15: జిల్లా నూతన మద్య నిషేధ ఆబ్కారి అధికారిగా గాయత్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారి షేక్ ఫయాజుద్దిన్ మల్కార్‌గిరికి బదిలా అయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నేడు శ్రీశైలంలో మహా కుంభాభిషేకం

శ్రీశైలం, ఫిబ్రవరి 15: శ్రీశైలంలో మహా కుంభాభిషేక మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం నుంచి ఈనెల 21 వరకు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నామని చెప్పారు. ప్రధాన ఆలయంలోని శివాజీగోపుర పునర్నిర్మాణ ప్రారంభంతోపాటు సుమారు 90కి పైగా ఉన్న ఉపాలయాలు, మూడు పంచమఠాల పునరుద్ధరణ, కొన్ని ఆలయాల పునరుద్ధరణ, ఆయా మఠాలలో శివలింగ, నందీశ్వరుల ప్రతిష్ఠ జరిపేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మహోత్సవాలకు పలుధార్మిక సంస్థలకు చెందిన పీఠాధిపతులు, మఠాధిపతులు, గురువులు, సాధకులు రానున్నారని తెలిపారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామిబ్రహ్మోత్సవాలు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 15: మండలంలోని వెల్టూర్‌లో నేటినుంచి రెండ్రోజుల పాటు అలివేలు మంగ సమేత లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ నిర్వాహకులు గురువారం ప్రకటనలో తెలిపారు. 16న శుక్రవారం ఉదయం 5.30 గంటలకు ధ్వజారోహణం, 8 గంటలకు పూర్ణాభిషేకం, 10 గంటలకు శేషవాహన సేవ, 11.30 గంటలకు సూర్యవాహన సేవ, రాత్రి 7 గంటలకు స్వామివారి ప్రత్యేక పూజలు, 8 గంటలకు శ్రీవారి కల్యాణ మహోత్సవం, రాత్రి 10గంటలకు భక్తబృందంచే భజన కార్యక్రమం, 17న శనివారం వేకువజామున 5 గంటలకు రథోత్సవం, రాత్రి 8 గంటలకు కుంకుమార్చన, రాత్రి 9.30కు ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

18న కంటి వైద్యశిబిరం

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 15: ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న ఆదివారం కొల్లాపూర్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు పాపల్‌రావు, కార్యదర్శి సుదర్శన్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మెడివిజన్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో కంటిచూపు పరీక్ష, కంటి నరాల పరీక్ష, లోవిజన్ పరీక్షలు, గ్లకోమా, రెటీనా, పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించనున్నారని తెలిపారు.

అంజన్న విగ్ర పునఃప్రతిష్ఠ

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి 15: మండలం లోని అక్కారంలో శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, గోపూజ, స్వామి ఉద్వాసన కార్యక్రమం, యాగశాల ప్రారంభం, నవగ్రహ మండపం ప్రారంభం, ఆంజనేయ స్వామి హోమం కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు ఇస్లావత్ రమేశ్, రవి, వసురూంనాయక్, రాజేశ్‌నాయక్, మూర్తిసార్ తెలిపారు. ఆలయం నుంచి ఉత్సహ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు.

వ్యక్తి ఆత్మహత్యా యత్నం

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 15: మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన శివవుడు(౩౦) గ్రామంలో రక్తసంబంధీకుల మధ్య వివాదంతో తీవ్ర మనస్తాపానికి గురై, బుధవారం వ్యవసాయ పొలం వద్ద పురుగులు మందు తాగి పడిపోయాడు. విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు అతన్ని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తాను ఆత్మహత్యకు కారణమైన గ్రామానికి చెందిన ముగ్గురి పేర్లను వాట్సప్‌లో పోస్ట్ చేసి, వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నాడు. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందిందని నాగర్‌కర్నూల్ ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు.

ఈకేసీవైసీ చేయించండి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 15: ప్రధానమంత్రి కృషి సమ్మాన్ నిధి కోసం రైతులు వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని బుద్దసముద్రంలో రైతులకు అవగాహన కల్పించారు.

విద్యార్థినులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ

కల్వకుర్తి, ఫిబ్రవరి 15: పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థినులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తాన్నారు. చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో రమాదేవి, ఉపాధ్యాయులు అరుణ, శారద, శిల్ప, ఫౌండేషన్ సభ్యులు రవిగౌడ్, నరేశ్, విక్రం, సాయి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 15: మండల పరిధిలోని నక్కలపల్లి, జొన్నలబొగుడ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నక్కలపల్లిలో రూ.20 లక్షల వ్యయంతో పనులు చేపడుతన్నట్లు తెలిపారు. అలాగే వెన్నచర్లలో మజీద్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవికుమార్, మాజీ ఎంపీటీసీ నర్సింహ, ధర్మేందర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సింగోటం రామన్న సేవలు మరువలేనివి

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 15: సింగోటం రామన్న పేదలకు చేసిన సేవలు గొప్పవని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏల్లేని సుధాకర్ రావు అ న్నారు. గురువారం మండలంలోని సింగోటం రామన్న దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని, సింగోటం రామన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగోటం రామన్న మృతి బీజేపీకి తీరని లోటన్నారు.

నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం

కొల్లాపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని బీజేపీ నాయకులు ప్రకటనలో పేర్కొన్నారు.

నివాళులర్పిస్తున్న సుధాకర్‌రావు

భార్యను కడతేర్చిన భర్త

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 15 : డబ్బు విషయమై గొడవపడి భార్యను గొడ్డలితో నరికిచంపిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ కనకయ్య కథనం ప్రకారం... జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డులో నివాసం ఉంటున్న శ్రీనివాసులు, ఇందిరకు 26 ఏండ్ల కింద వివాహమైంది. వారికి అఖిల అనే కూతురు ఉన్నది. కూతురికి సంబంధించిన బంగారు నగలు, నగదును భార్యకు తెలియకుండా భర్త ఇతర వ్యవహారాలకు వాడుకున్నాడు. ఈ విషయం తెలియడంతో ఇద్దరి మధ్య ఆదివారం గొడవ జరిగింది. మాటామాట పెరగడంతో కోపోద్రిక్తుడైన భర్త శ్రీనివాసులు భార్యపై గొడ్డలితో దాడి చేశాడు. దీంతో భార్య అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే ఇంటికి తాళం వేసి భర్త అక్కడి నుంచి పరారయ్యాడు.

హైదరాబాద్‌లో చదువుకుంటున్న కూతురు అఖిల మూడు రోజులుగా తల్లికి, తండ్రికి ఫోన్ చేస్తే ఎంతకూ ఫోన్ ఎత్తడంలేదు. దీంతో గురు వారం ఆమె ఇంటికి వచ్చింది. తాళం వేసి ఉండడంతో చుట్టు పక్కల వారితో కలిసి తాళం పగులగొట్టి చూడగా తల్లిశవమై క